
# చెక్క బొమ్మలు

తెరవెనుక తుండి కళాకారులు చేతులతో తెరముందు బొమ్మలను ఆడిస్తూ పాట మరియు వచ్చిన రూపంలో సంబంధిత కథ చెబుతూవుంటారు. ఈ విద్య తరతరాల నుండి వచ్చినది. గ్రంధస్తం కాలేదు. మౌఖికంగా వచ్చిన విద్య.

వీరు ఈ క్రింది కథలు చెబుతారు. (1) లవకుశ (2) బాలనాగమ్మ (3) ధర్మాంగద (4) చెంచులక్ష్మి (5) కాంతిమతి (6) కనకతార (7) ప్రహ్లాద (8) సారంగధర (9) గయోపాఖ్యానం (10) సావిత్రి (11) గులేబకావళి మొదలైనవి చెప్పుచున్నారు.

ఈ కథను గ్రామాలలో రాత్రి 9.00 గంటలకు మొదలుపెడితే 4.00 గంటల వరకూ చెబుతారు. గ్రామాలలో పెళ్లిళ్లకు, ఉత్సవాలకు పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం మీద రెండు బృందాలున్నాయి.

1. శ్రీ మోతు జగన్నాధం, అంబాపురం, నర్మిడ మండలం, వరంగల్ జిల్లా
2. శ్రీ మోతు యాదగిరి, బోరుగుపేట, వెంకటాపురం మండలం, వరంగల్ జిల్లా



ఈ కళాకారులు బుడిగజంగం కులస్థులు. ప్రదర్శన లేనప్పుడు బిక్షాటనకానీ, ప్లాస్టిక్ సామానులు అమ్ముకొనుట చేస్తూవుంటారు. చెక్క బొమ్మలను బూరుగ కట్టెతో చేస్తారు. వరంగల్ జిల్లాలోని చర్యాల మండలంలో ఆకునూరు గ్రామంలో శ్రీ అవుసల రామయ్య ఈ బొమ్మలను చాలా ఏళ్లక్రితం చేశారు. ఆ బొమ్మలకు బట్టలు అలంకరణచేసి ఆడిస్తూంటారు. ఆ బొమ్మలనే ఇప్పటికే ఆడిస్తున్నారు. ఇప్పుడు బొమ్మలను తయారుచేసేవారు కూడా లేరు. ఈ రెండు బృందాల తరువాత క్రొత్తవారు ఈ కళను అభ్యసిస్తే కానీ ఈ కళకు మనుగడ లేదు.